

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 70 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 09, ఫిబ్రవరి 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# పైసా సంపాదన.. ప్రాణాలు తోడేస్తుంది !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




- కన్ స్ట్రక్షన్స్ కలెక్షన్లు
- భవన నిర్మాణాలతో భలే వ్యాపారాలు
- అడ్వాన్స్‌ల పేరు మీద కోట్ల రూపాయలు దండుకుంటున్నారు
- అమాయక ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్న వ్యాపారస్తులు
- ఫ్లాట్స్ అమ్మబడును అంటూ దందా మొదలు పెడుతున్నారు
- భవన నిర్మాణాలు పూర్తికాకుండానే మొత్తం పైసలు వసూలు చేస్తున్నారు
- ఉన్నపాటుగా వెలుగులోనికి వచ్చిన వైట్ వాటర్ కన్ స్ట్రక్షన్
- కేసు నమోదు చేసిన పోలీసులు
- సైబరాబాద్ ఈఓడబ్ల్యూ కార్యాలయంలో 100 మందికి పైగా ఫిర్యాదులు
- మరోవైపు ప్రభుత్వ భూములను వేలాలతో పేలాలు అమ్మినట్లు అమ్ముతున్నారు
- అక్రమంగా మనీ లాండరింకు పాల్పడుతున్న బడా సంస్థలు
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రాష్ట్రంలో అక్రమ వ్యాపారాలు పెచ్చుగా జరుగుతున్నాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని ఫ్లాట్స్ అమ్మకాలలో భాగంగా కోట్ల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని దానివల్ల అమాయక ప్రజలు ఎక్కువగా మోసపోతుండగా బడా వ్యాపారస్తులందరూ సాధారణ ప్రజలను బూరెలు కొట్టిస్తున్నారన్నారు. పెద్ద పెద్ద భవనాల నిర్మాణంలో భాగంగా స్థల సేకరణకు ముందే భవన అనుమతులు ఉన్నాయంటూ వాటిని వేలం పెడుతూ వందల సంఖ్యలో వేల సంఖ్యలో అమాయక ప్రజల దగ్గర అధిక సంఖ్యలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమ మనీ లాండరింగుకు పాల్పడుతుండడమే కాకుండా సంవత్సరాలకు మించి ప్రజలను వేధిస్తూ అక్రమ వ్యాపారాలకు అడ్డులేదనే విధంగా చలాయించుకుంటున్నారని ఆరోపించారు. చిన్న స్థాయి పెద్ద స్థాయి అని భేదం లేకుండా పైసా పైసా కూడబెట్టుకొని సంపాదించుకున్న ధనాన్ని అంతా ఒకసారిగా వ్యాపారస్తుల చేతిలో పెట్టి నానా తిప్పలు పడుతున్న అమాయకులను ఎవ్వరూ పట్టించుకోలేకపోవడం తీరని అన్యాయంగా భావించాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి చోట ఐదేసి పదుల సంఖ్యలో అంతస్తుల పేరున పెద్ద భవనాలకు షరతులు లేని అనుమతులను మంజూరు చేయడం వెనకాల తీవ్రమైన రాజకీయ ప్రభావం రాజకీయ ప్రోత్సాహం రాజకీయ శక్తుల సహకారం,రాజకీయ ఒత్తిళ్లు ఉంటున్నందువల్లనే

- మిగతా 2లో..

## క్రైస్తవ ఆస్తులపై దాడులు అమానుషం

- సిబిసి సంఘ పెద్దలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- భూములు కబ్జాలు చేయాలంటే క్రైస్తవ ఆస్తులే కనబడుతున్నాయా
- చట్టబద్ధంగా పోరాడి మిషనరీ ఆస్తులను కాపాడుకుంటాం
- ట్రస్టు సేవలను నిరంతరం కొనసాగిస్తాం
- 146 సంవత్సరాలుగా ట్రస్టు పరిచర్య సేవలు కొనసాగుతూనే ఉన్నాయి
- మద్రాస్ కోర్టు తీర్పు భూ కబ్జాదారులకు చెంపపెట్టు లాంటిది
- క్రైస్తవ సేవలకు అడ్డుపడడం విచక్షణ రాహిత్యం
- నిందలను అవమానాలను దేవుని పరిచర్య కొరకు తట్టుకోగలం
- త్రి నగర క్రైస్తవ సమాజం మేల్కోవాలి
- సిబిసి సంఘం మిషనరీ ఆస్తులపై దాడులు ఇంకెంతకాలం



3

## ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్ సంచలన ఆరోపణలు



5

## చిన్నారుల గుండె ఆపరేషన్లు (హార్ట్ సర్జరీస్)

3

## ఆధార్ నంబర్‌తో అపార్ ఐడి పొందండి

సులభమైన 3 దశలు




2




## ప్రజా హక్కుల రక్షణ దారులపై పగ పట్టకండి

- కేబుల్ అసోసియేషన్ నాయకులపై విషం గట్టకండి
- ప్రభుత్వంపై బాధ్యతాయుతమైన విమర్శలు చేయడం సహజమే
- కల్పితాలతో కుట్రలు ఫన్నే వాళ్లపై చూపిస్తున్న కోపం అందరిపై చూపించకండి
- రాజకీయ పార్టీల మేనిఫెస్టోల కన్నా జీవోలు పెద్ద గొప్పది కాదు
- ప్రభుత్వ కఠిన తరం వల్ల మేలు జరిగేది ఆంధ్ర మీడియాకే
- కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో కీలక పాత్ర పోషించినది కేబుల్ ఛానల్ వ్యవస్థే
- అవకాశం దొరికింది కదా అని అణిచివేయకండి
- ఇప్పుడిప్పుడే ఎదిగే జర్నలిస్టులను ఇరకాటంలో పడెయ్యకండి
- జర్నలిజం అనే వృత్తి ధర్మాన్ని మాత్రమే చేస్తున్నాము
- జర్నలిజం ముసుగులో బడా వ్యాపారాలు చేస్తున్నదంతా పెద్దోల్లె
- కేబుల్ ఛానల్ ను రక్షిస్తారా శిక్షిస్తారా మీ ఇష్టం
- కేబుల్ అసోసియేషన్ నాయకులు అక్రిడేషన్ల కేటాయింపును పునరుద్ధరించాలి
- జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ డిమాండ్

2

# ఆధార్ నంబర్‌తో అపార్ ఐడి పొందండి

సులభమైన 3 దశలు




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

అపార్ ఐడి తెలుసుకోవడానికి 3 సులభమైన దశలు:

ఈ ఐడి ని తెలుసుకోవడానికి లేదా డౌన్‌లోడ్ చేసుకోవడానికి మీరు దిగిలాకర్ (డిజిలాకర్)ను ఉపయోగించాలి.

దశ 1: దిగిలాకర్ లో లాగిన్ అవ్వండి:

దిగిలాకర్ యాప్/వెబ్‌సైట్‌కి వెళ్లండి: ముందుగా, మీ మొబైల్‌లో దిగిలాకర్ యాప్ ను తెరవండి లేదా వెబ్‌సైట్‌ను https://www.digilocker.gov.in/ సందర్శించండి.

లాగిన్: ఆధార్ నంబర్‌ను లేదా మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి, మీ సెక్యూరిటీ పిన్ తో లాగిన్ అవ్వండి. ఓటీపీ ధృవీకరణ: మీ ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ ని నమోదు చేసి, లాగిన్ పూర్తి చేయండి.

**దశ 2: అపార్ ఐడి కోసం వెతకండి:**

సెర్చ్ డాకుమెంట్స్: లాగిన్ అయిన తర్వాత, 'సర్చ్ డాక్యుమెంట్స్' (డాక్యుమెంట్‌లను వెతకండి) ట్యాబ్‌పై క్లిక్ చేయండి. శోధన: సెర్చ్ బార్‌లో "అపార్ ఐడి" లేదా "అకాడమిక్ బ్యాంకు అఫ్ క్రెడిట్స్ (ఏబీసీ)" అని టైప్ చేసి, కనిపించిన ఎంపికను ఎంచుకోండి. వివరాలు ధృవీకరణ: మీ ఆధార్ నంబర్ ద్వారా ధృవీకరణ (ఈ -కే వైసీ) పూర్తయినట్లు నిర్ధారించుకోండి. ఒకవేళ మొదటిసారి చేస్తున్నట్లయితే, మీ వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించడానికి కొన్ని వ్యక్తిగత మరియు విద్యా వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది.

**దశ 3: అపార్ ఐడి ని పొందండి/డౌన్‌లోడ్ చేయండి:**

ఇష్యూడ్ డాకుమెంట్స్: ధృవీకరణ పూర్తయ్యాక, మీ హోమ్ స్క్రీన్‌పై లేదా 'ఇష్యూడ్ డాక్యుమెంట్స్' (జారీ చేయబడిన డాక్యుమెంట్లు) విభాగంలో మీ అపార్ ఐడి కార్డు కనిపిస్తుంది. డౌన్‌లోడ్: ఇక్కడ మీరు మీ 12-అంకెల అపార్ నంబర్‌ను చూడవచ్చు మరియు దానిని పిడిఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ముఖ్య గమనిక:**

సమ్మతి తప్పనిసరి: అపార్ ఐడి జనరేట్ కావాలంటే, విద్యార్థి/తల్లిదండ్రులు/సంరక్షకులు అపార్ ఐడి సమ్మతి పత్రాన్ని (కాన్సెంట్ ఫారం) పాఠశాల/కళాశాలలో సమర్పించి ఉండాలి. పాఠశాలను సంప్రదించండి: ఒకవేళ మీ అపార్ ఐడి డిజిలాకర్‌లో కనిపించకపోతే, ఐడి జనరేషన్ ప్రక్రియ గురించి తెలుసుకోవడానికి మరియు మీ వివరాలు ఉడిస్ం పోర్టల్‌లో సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకోవడానికి మీరు చదువుతున్న పాఠశాల లేదా విద్యా సంస్థ అధికారులను సంప్రదించడం ఉత్తమం.

# హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**గుంటూరు, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమితులై రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను వారి సొంత రాష్ట్రాలకు తక్షణమే బదిలీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో వీడియో సందేశం ద్వారా ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. జూన్ 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పటికీ, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులను స్థానికత ప్రకారం మార్చిన ప్రభుత్వాలు హోంగార్డుల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. సుమారు 11 సంవత్సరాలుగా ఉద్యోగం ఒక రాష్ట్రంలో, కుటుంబం మరో రాష్ట్రంలో ఉండటంతో హోంగార్డులు మానసిక, ఆర్థిక, కుటుంబపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హోంగార్డులు తమ అసలు విధులతో పాటు మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల ఇళ్లలో అనధికారిక సేవలకు వినియోగించబడుతున్నారని, రవాణా ఖర్చులు మరియు కుటుంబ బాధ్యతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునే పరిస్థితి లేకుండా పోయిందని, పిల్లలు రెండు రాష్ట్రాల్లో చదువుకోవడం వల్ల భవిష్యత్తులో స్థానికత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హోంగార్డులకు పూర్తి వేతనాలు చెల్లించాలని, రోజువారీ వేతనాన్ని రూ.1,124గా నిర్ణయించాలని, పే స్కేల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫాం కిట్ మార్పు, వాషింగ్, కవాతు అలవెన్సుల పెంపు, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్యం, జీఓ నెం.77 ప్రకారం మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే విధుల నిమిత్తం హోంగార్డుల రవాణా కోసం ప్రభుత్వమే బస్సులు ఏర్పాటు చేయాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి హోంగార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

# పైస "సంపాదన" ప్రాణాలను తోడేస్తుంది

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి ఆగడాలు సునాయాసంగా జరిగిపోతున్నాయన్నారు.ఒకవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందంటూ ప్రచారాలు చేస్తూనే ప్రధాన నగరాలలో లెక్కలేనంత వ్యాపారం చేస్తుండడం రాజకీయ అనుకూలతకు సంబంధించిన శక్తులు మాత్రమే ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వాల సహకారంతో ఎలాంటి వ్యాపారాలైన చేసుకోవడానికి వెసులుబాటులు సంపాదించుకోగల శక్తి సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లు బిల్డర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వాలనే టార్గెట్ గా చేసుకొని అధికారంలో ఉన్న పార్టీలలోనికి జంప్ అవుతూ వ్యాపారాలతో సంపాదించుకుంటున్న సొమ్మును కాపాడుకోవడం కోసం రాజకీయ పరుపతిని వాడుకోవడం ఒక రకమైన వ్యాపారమైతే ప్రభుత్వ భూములలో అధికారికంగా జరుగుతున్న వేలంపాటలలో దక్కించుకుంటున్న భూములకు గాను ఇష్టానుసారమైన భవన నిర్మాణాలను తల పెట్టుకుంటూ అధికారికంగా సామాన్య ప్రజల వద్ద డబ్బులు వసూళ్లకు పాల్పడడం మరోరకమైన వ్యాపారంలో భాగంలాగా కొనసాగుతుందన్నారు.సొసైటీ పేర్ల మీద ప్రైవేట్ వ్యాపారాలను కొనసాగిస్తున్న వ్యక్తులను ఏ విధమైన శక్తులను అరికట్టలేకపోతున్న ప్రతి సందర్భాలలో ప్రభుత్వాలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో అలాంటి వ్యాపార శక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్నంతకాలం అక్రమ వ్యాపారాల ముసుగులో వందల కోట్లు,వేలకోట్లు దండుకునేటువంటి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతూ సునాయసమైన మార్గంలో భాగాలు లాంటివన్నారు.మనీ లాండరింగ్ కు పాల్పడుతుండడం నేరమని తెలిసినప్పటికిని పైసా వ్యాపారాల కోసం పాకులాడటం మాత్రం మానడం లేదన్నారు.కేవలం వ్యాపారస్తుల చేతుల్లోనే వందల కోట్ల రూపాయలు, వేలకోట్ల రూపాయలు,లక్షల కోట్ల రూపాయలు, మూలుగుతున్నాయంటే పైస సంపాదన వ్యాపారాలు ఎంత సునాయాసంగా జరుగుతున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.నమ్మి మోసపోవడం సామాన్యుల వంతు అవుతుండగా నమ్మిన వాళ్లను మాత్రమే మోసం చేయడం వ్యాపారస్తుల వంతు నడుస్తుందన్నారు.ఒకానొక సందర్భంలో తెలుగు రాష్ట్రాలను కుదిపేసిన చిట్ఫండ్స్ వ్యాపారాలు సామాన్య కష్టమర్లను అన్ని రకాల మోసగించిన తీరును పరిశీలిస్తున్న సమయంలోనే భవన నిర్మాణాల కన్స్ట్రక్షన్స్ లో డబ్బులు పెట్టుకొని మోసపోతున్న వేలాది లక్షలాది సామాన్య ప్రజలను ఏ శక్తులు కాపాడలేకపోతున్నాయన్నారు. కొంతకాలంగా సామాన్య ప్రజలను నమ్మించి మోసగిస్తూ సుమారు 500 మందికి పైగా కస్టమర్ల దగ్గర డబ్బులు వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కూకట్పల్లిలోని వైట్ వాటర్ కన్స్ట్రక్షన్స్ పై పోలీసు యంత్రాంగం గురి పెట్టడంతోపాటు ఫ్లాట్స్ కట్టిస్తామని మోసం చేసిన వైట్ వాటర్ కన్స్ట్రక్షన్స్ పై క్షేత్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయని గమనించి 500 మంది నుండి 27 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లుగా ఫిర్యాదులు రావడంతో 10 ఏళ్లుగా ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నట్లు వైట్ వాటర్ కన్స్ట్రక్షన్ యజమాని అజయ్ కుమార్ తో పాటు పలువురుపై ఇప్పటికే సైబరాబాద్ జిఓ డబ్ల్యు లో వందకు పైగా ఫిర్యాదులు అందినందున కేసులు నమోదు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం అన్నారు.ఇదేవిధంగా రాష్ట్రంలో లెక్కలేనని కన్స్ట్రక్షన్స్ నడుస్తున్నాయని వాటన్నిటిపై పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టి సామాన్య ప్రజల నుండి కోట్ల రూపాయలను దండుకుంటున్న వ్యాపారస్తులను ఐటీ లెక్కలతో పాటు నిర్మాణాల లెక్కలను,వసుల్లకు పాల్పడుతున్న లెక్కలను పరిశీలిస్తూ మనీ లాండరింగ్ లాంటి పగడ్బందీ కేసులతో సామాన్య ప్రజలకు రక్షణగా నిలవాలని పిలుపునిచ్చారు.సాధారణ ప్రజలను వేధిస్తున్న ఎలాంటి వాళ్లనైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదంటూ అలాంటి బాధ్యతను తీసుకోవడంలో జై భీమ్ సంస్థ యజమానిగా ఎప్పుడు ముందుంటానంటూ ప్రజలకు హామీ ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు చేపట్టే విధంగా అధికారులకు పూర్తి బాధ్యతలు కల్పించబడాలని ఆకాంక్షించారు.

# ప్రజా హక్కుల రక్షణ దారులపై పగ పట్టకండి

కేబుల్ అసోసియేషన్ నాయకులపై విషం గట్టకండి

ప్రభుత్వంపై బాధ్యతాయుతమైన విమర్శలు చేయడం సహజమే

కల్పితాలతో కుట్రలు ఫన్నే వాళ్లపై చూపిస్తున్న కోపం అందరిపై చూపించకండి

రాజకీయ పార్టీల మేనిఫెస్టోల కన్నా జీవోలు పెద్ద గొప్పది కాదు

ప్రభుత్వ కఠిన తరం వల్ల మేలు జరిగేది ఆంధ్ర మీడియాకే

కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో కీలక పాత్ర పోషించినది కేబుల్ ఛానల్ వ్యవస్థే

అవకాశం దొరికింది కదా అని అణిచివేయకండి

ఇప్పుడిప్పుడే ఎదిగే జర్నలిస్టులను ఇరకాటంలో పడెయ్యకండి

జర్నలిజం అనే వృత్తి ధర్మాన్ని మాత్రమే చేస్తున్నాము

జర్నలిజం ముసుగులో బడా వ్యాపారాలు చేస్తున్నదంతా పెద్దోల్లె

కేబుల్ ఛానల్ ను రక్షిస్తారా శిక్షిస్తారా మీ ఇష్టం

కేబుల్ అసోసియేషన్ నాయకులు అక్రిడేషన్ల కేటాయింపును పునరుద్ధరించాలి

జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ డిమాండ్



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అక్రిడేషన్ల కేటాయింపును తక్షణమే పునరుద్ధరించాలని జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్,డాక్టర్ బరిగెల శివ డిమాండ్ చేశారు.జర్నలిస్టుల హక్కులు, ప్రయోజనాలను హరించేలా ఉన్న జీవో నెం.252ను వెంటనే రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ కేబుల్ అసోసియేషన్ జేఏసీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్,బరిగెల శివతో పాటు,కమిటీ సభ్యులు హాజరయ్యారు.సమావేశానికి ఆనంచి వెంకటశ్వర్లు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా విరహత్ ఆలీ, పాశం యాదగిరి,మారుతీ సాగర్,పోలా కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బరిగెల శివ మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులు హక్కుల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ,స్వంత రాష్ట్రంలోనూ జర్నలిస్టులపై అణిచివేతలు,అవమానాలు, నిర్బంధాలు కొనసాగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయకుండా తెలంగాణ మీడియా అకాడమీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.అక్రిడేషన్ అంటేనే గుర్తింపు అని, ఆ కనీస గుర్తింపునే హరించేలా మీడియా అకాడమీ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. కేబుల్ చానెల్ రిపోర్టర్లకు న్యాయం చేయాలని మీడియా అకాడమీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న అసెంబ్లీ సమావేశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తుండగా ఎలక్షన్లు నిర్వహించబడుతున్న ప్రతి సందర్భంలో ప్రభుత్వాలు ప్రజా రక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న మేనిఫెస్టోల కన్నా ప్రభుత్వ జీవోలు పెద్దవి కాదని గుర్తు చేశారు.మేనిఫెస్టోలలోని హామీలే తార్మారవుతుండగా జర్నలిస్టులపై,సాధారణ కేబుల్ ఛానల్ వ్యవస్థలపై మూకుమ్మడిగా దాడి చేస్తూ గత ప్రభుత్వం తోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేటాయించిన అక్రిడేషన్ అన్ని తొలగించే ప్రయత్నం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు.సాధ్యమైతే అత్యధిక సంఖ్యలో అక్రిడేషన్లను పొడిగిస్తూ జర్నలిజాన్ని నిజాయితీగా పక్షపాతంగా సమాజం కొరకు పాటుపడుతున్న జర్నలిస్టులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వం బలపడుతుందే తప్ప ఏమాత్రం అభాసుపాలు కాదన్నారు.ప్రభుత్వాలను క్రమశిక్షణ మార్గంలో విమర్శించడం సర్వసాధారణమేనని జర్నలిస్టులు ప్రశ్నిస్తేనే ప్రభుత్వం అనుకున్న దానికన్నా ప్రజలకు ఎక్కువగా మేలు చేయగలుగుతుందని దానిని అన్ని విధాల ప్రభుత్వం గుర్తించాలన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి తీవ్రంగా శ్రమిస్తుంది కూడా కేబుల్ ఛానల్ లేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు.అవకాశం దక్కింది కదా అని చిన్నకారు జర్నలిస్టు కేబుల్ ఛానల్ సంస్థల పై ఉక్కు పాదం మోపితే ఊరుకునేది లేదన్నారు.జర్నలిస్టుల ఆత్మగౌరవానికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కేబుల్ చానెల్ జేఏసీ అసోసియేషన్ నాయకులు టీజేఏసీ (TJAC) అనం చిన్ని వెంకటేశ్వర్లు, కేకేఆర్ ఎన్24 న్యూస్ టీజీ5 న్యూస్, బీబీఆర్ వేణు (సీఈఓ) ఏ1 టీవీ,వేలూరి శివ కుమార్ (ఎండీ) టీవీ6 న్యూస్, బీఎన్ చారి (సీఈఓ) మీ టీవీ,నరేంద్ర రాజ్ బీజే టీవీ,రవి వి5 న్యూస్,వెంకట్ 9 భారత్ సమాచార్,మహేష్ కుమార్ ఉపాధ్యాయ (సీఈఓ) ఎన్ఎస్‌టీవీ (చీఊఎ),ఎన్. సురేష్ (ఎండీ) ఎన్ స్టూడియో, హెచ్. సంతోష్ కుమార్ ఐబీటీవీ (IBTV),ఐ. భాస్కర్ రెడ్డి టీఆర్9 (TR9),రమేష్ ఏబీ న్యూస్,సిహెచ్. బ్రహ్మం స్టూడియో 18 న్యూస్,ఎస్. భరత్ కుమార్ శర్మ జభూమి టీవీ, బి. రవి (రిపోర్టర్) స్టూడియో 18 న్యూస్,సిహెచ్. అఖిల్ ఎస్‌వీ6 న్యూస్,ఎస్. శ్రీరాములు ఎంఎల్‌సీ (మీజ),డి. ప్రసాద్ ఎస్10 న్యూస్, పొదిల వెంకట్ ఆదాబ్ ఆసియా న్యూస్ నయీమ్, ఈ69 న్యూ కేబుల్ టీవీ,ఆర్. భాను ప్రసాద్ షార్ప్ ఇండియన్స్ టీవీ చానెల్ ఐ టీవీ,దుపం ప్రసాద్ జేఆర్‌ఎన్ (జీ=చీ),గాయత్రి రెడ్డి పీ న్యూస్, రవి కుమార్ సత్య న్యూస్,విజయ్ కుమార్ టీజీ న్యూస్,నందు షాడో న్యూస్,నరేంద్ర రవికిరణాలు టీవీ,రవితేజ (సీఈఓ) తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యా వెలుగులతో భవిష్యత్ దిశగా అడుగులు

తిర్మలయపల్లిలో కేజీబీవీ స్కూల్ - కాలేజీ ఫేర్వెల్ ఘనంగా

**వరంగల్ జిల్లా, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



రాయపర్తి మండలం తిర్మలయపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) స్కూల్, కాలేజీ ఫేర్వెల్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ వేడుక ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఆరో వార్డు మెంబర్ బరిగెల కుమారస్వామి హాజరై విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యే నిజమైన ఆయుధమని, అదే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి దోహదపడే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అతిథులను సన్మానించి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. మొత్తంగా ఈ ఫేర్వెల్ వేడుక విద్యార్థుల జీవితాల్లో మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# క్రైస్తవ ఆస్తులపై దాడులు అమానుషం





**సిబిసి సంఘ పెద్దలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**
**భూములు కబ్జాలు చేయాలంటే క్రైస్తవ ఆస్తులే కనబడుతున్నాయా**
**చట్టబద్ధంగా పోరాడి మిషనరీ ఆస్తులను కాపాడుకుంటాం**
**ట్రస్టు సేవలను నిరంతరం కొనసాగిస్తాం**
**146 సంవత్సరాలుగా ట్రస్టు పరిచర్య సేవలు కొనసాగుతూనే ఉన్నాయి**
**మద్రాస్ కోర్టు తీర్పు భూ కబ్జాదారులకు చెంపపెట్టు లాంటిది**
**క్రైస్తవ సేవలకు అడ్డుపడడం విచక్షణ రాహిత్యం**
**నిందలను అవమానాలను దేవుని పరిచర్య కొరకు తట్టుకోగలం**
**త్రి నగర క్రైస్తవ సమాజం మేల్కోవాలి**
**సిబిసి సంఘం మిషనరీ ఆస్తులపై దాడులు ఇంకెంతకాలం**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లాలో గల సెంటినరీ బాప్టిస్ట్ సంఘం చరిత్ర మిషనరీ పరిచర్యలో ఎనలేని ప్రాధాన్యతను కాపాడుకొంటుందని సంఘ పెద్దలు తెలియజేస్తున్నారు. మిషనరీ ఆస్తులను మిషనరీ భూములను కబ్జాలు చేయడానికి పలుమార్లు సంఘంపై దాడులు జరుగుతుండగా ఆదివారం మధ్యాహ్నం క్రైస్తవ ఆస్తులను మిషనరీ పరిచర్యను కాపాడుకోవడం కోసం సంఘ పెద్దల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్షణ ర్యాలీని నిర్వహించారు. త్రి నగర క్రైస్తవ సమాజాన్ని ఒక్కసారిగా కదిలిస్తున్న సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ భూముల కబ్జాలపై తీవ్రమైన అలజడులు సంభవించబడుతున్నాయి. ఈ మధ్యకాలంలో సుమారుగా నాలుగు సార్లు కబ్జాలు నిర్వహించడం కోసం అసాంఘిక శక్తులు సంఘంపై దాడులు నిర్వహిస్తూనే నేరుగా మిషనరీ పరిచర్యలకు సంబంధించిన భూములను కబ్జాలు చేయుట కొరకు తీవ్రమైన వృత్తిలను పెంచుతూనే వాళ్ళ కబ్జాలకు అడ్డుపడుతున్న సంఘ పెద్దలపై మానసిక శారీరక ఆర్థిక దాడులను చేయిస్తున్నారు. కేవలం ట్రస్టు పరిచర్యను కొనసాగించడానికి మాత్రమే మిషనరీ ఆస్తులను కాపాడుకుంటున్నామని ఒకవైపు సంఘ పెద్దలు తెలుపుతున్నప్పటికీ 150 సంవత్సరాలుగా కొనసాగించబడుతున్న క్రైస్తవ పరిచర్యతో పాటు మిషనరీ సేవలను నియంత్రిస్తూ ఎలాగైనా భూములను తమ వశం చేసుకోవాలని తీవ్రమైన కుట్రలు పన్నుతున్న అసాంఘిక శక్తుల ఆగడాలకు కళ్లెం వేయబడేది ఎప్పుడో తెలియదు గాని ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉండబనటువంటి సెంటినరీ బాప్టిస్ట్ సంఘంపై తీవ్రమైన ఒత్తిడితో కూడిన రాజకీయాలు నడుస్తుండడం వాటితో పాటు మిషనరీ ఆస్తులు క్రైస్తవ భూములను కబ్జాలు చేసుకోవాలని తీవ్రమైన ప్రయత్నాలు దినదినం పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ సందర్భంగా ఆదివారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొటెస్టు కార్యక్రమంలో వందలాది మంది క్రైస్తవ విశ్వాసులు పాల్గొనగా సంఘ పెద్దల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడంమైనది అందులో ప్రధానంగా సంఘ అధ్యక్షులు విజయ స్వరూప్ సంఘ సెక్రటరీ డాక్టర్ క్రిస్టోఫర్ మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అందరూ ఐక్యంగా మాట్లాడుతూ సెంటినరీ బాప్టిస్ట్ సంఘంపై జరుగుతున్న దాడి త్రినగర క్రైస్తవ సమాజంపై జరుగుతున్న దాడిగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కులాలకు మతాలకు అతీతంగా చదువు విద్య ప్రాధాన్యతలతో ప్రధాన సూత్రంగా ముందుకు సాగుతున్న క్రైస్తవ మిషనరీ సేవలను అడ్డగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా పెట్టుబడిదారులు అగ్రవర్ణాలు ఈ కబ్జాల వెనుక ఉన్నారని వాళ్ళందరూ ఇకనైనా క్రైస్తవ ఆస్తుల జోలికి రాకూడదని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రొటెస్టు కార్యక్రమానికి సహకారంగా నిలవడం సంఘం నిర్వహిస్తున్న మిషనరీ పరిచర్య ప్రభావమేనని గుర్తు చేశారు. సంఘంపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ప్రార్థన శక్తిని బైబిల్ పఠణాన్ని అత్యధికంగా నమ్ముతూ విశ్వసిస్తామన్నారు. 24 గంటల పాటు ఎంత కష్టమైనా భరించి ఎన్ని నిందలైనా ఎదుర్కొని ఎన్ని అవమానాలు నైనా పడుతూ ,శారీరక దాడులను నియంత్రించుకుంటూనే మిషనరీ పరిచర్యకు ఆటంకాలు కల్పించబడకుండా రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కబ్జాదారులు కన్నేసి కాలేస్తే సహించబోమని క్రైస్తవ స్థలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి బ్రాండ్ షాపులు నిర్మించుకోవడానికి చిట్ ఫండ్స్ ఏర్పాటు చేసుకోవడానికి మిషనరీ స్థలాలు ఎవరి బాబు జాగిరి కాదని కేవలం ట్రస్టు పరిచర్య నిర్వహించడం కోసం 1880లో మిషనరీలు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంలో వేలంపాటలో కొనుగోలు చేసిన ఆస్తులను సెంటినరీ బాప్టిస్ట్ మిషనరీ పరిచర్య కొరకు వదిలి వెళ్లారని 1884లో మొదలైన పరిచర్య సేవలు 1902 లో ఏర్పాటు చేయబడిన విలియం కేరి పాఠశాల తో పాటు 1912లో నిర్వహించబడిన అనాధ ఆశ్రమంను ఎలాంటి ఆటంకాలు ఎలాంటి అవరోధాలు సంభవించకుండా నేటికీ కొనసాగిస్తున్నామని పేద విద్యార్థులకు ఎంతో ఖర్చుతో కూడుకున్న సొమ్మును వెచ్చిస్తూ వేలాదిమంది అనాధ విద్యార్థులకు చదువునిస్తున్నామని,మిషన్ హాస్పిటల్ పరిచర్య కోసం ఒక క్రైస్తవులే కాకుండా వేలాదిమంది ఇతరులు కూడా సేవలు పొందుకుంటున్నారని అలాంటి సేవలను అందించడం కోసం సంఘ పెద్దలముగా క్రైస్తవ సమాజంగా తప్పకుండా బాధ్యతను వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవ మిషనరీ ఆస్తులన్నీ కబ్జాలు చేయబడినాయని ప్రస్తుతం కేవలం సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సంబంధించిన ఆస్తులు భూములు మాత్రమే తెగించి కాపాడుకుంటున్నామని ఇదంతా కేవలం భవిష్యత్ తరాలకు మిషనరీ పరిచర్యను అందించడం కోసం చేస్తున్నటువంటి గొప్ప ప్రయత్నంలో భాగమే అన్నారు. మండల శ్రీనివాస్ రెడ్డి అను వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తన పలుకుబడిని ఉపయోగిస్తూ క్రైస్తవ భూములను మిషనరీ భూములను ఎలాగైనా కబ్జాలు నిర్వహించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సిఎస్ నెంబర్ 124/1994 కేసును మద్రాస్ కోర్టు తుది తీర్పు వెలువరించగా అట్టి కేసులో ప్రత్యర్థులుగా ఉన్నటువంటి మండల శ్రీనివాస్ రెడ్డి రేణిగుంట్ల జాన్సన్ మంద సురేందర్ లాంటి వ్యక్తులకు మిషనరీ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేవని వాళ్ళు తయారు చేసుకున్న భూపత్రాలు క్రైస్తవ మిషనరీ ఆస్తులపై ప్రభావం చూపవని తెలుపుతూ విడుదల చేసిన ఉత్తర్వుల ఆధారంగా మిషనరీ ఆస్తులు వ్యక్తిగతమైన సేవల కోసం కాదని కేవలం ట్రస్టు ఆధారంగా సేవ నిర్వహించుకోవడానికి మాత్రమే ఏర్పాటు చేయబడ్డాయని వివరించారు ప్రజా సేవలు పరిచర్య సేవలు ట్రస్ట్ సేవలు మిషనరీ సేవలకు మినహాయిస్తే ఏ విధమైనటువంటి వ్యక్తిగత స్వలాభాల కోసం సెంటినరీ బాప్టిస్ట్ సంఘానికి సంబంధించిన ఆస్తులను ఉపయోగించుకోవడానికి వీలులేదని తేల్చి చెప్పారు. సంఘ పెద్దలమైన మేము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూనే క్రైస్తవ ఆస్తులను క్రైస్తవ విలువలను మిషనరీ పరిచర్యలను కాపాడుకోవడం కోసం ఎన్నో రకాలైన ఒత్తిడిలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. క్రైస్తవ ఆస్తులను రక్షించుకునే క్రమంలో సంఘ పెద్దలమైన మమ్మల్ని అసాంఘిక శక్తులు ఎన్నో విధాలుగా టార్గెట్ చేసుకుంటున్నాయని వాటన్నిటిని త్రీ నగర క్రైస్తవ సంఘాల విశ్వాసులతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు దగ్గర కోణంలో పరీక్షించాలని తెలిపారు. పోలీస్ అధికారులు రాజకీయ నాయకులు ప్రభుత్వం తరపున మిషనరీ ఆస్తులకు రక్షణగా నిలవాలని మద్రాస్ కోర్టు తీర్పునిచ్చిన విధంగా శాసనసభ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవ ఆస్తులకు క్రైస్తవ సమాజానికి క్రైస్తవ మిషనరీ సేవలకు రక్షణ కవచం లాంటి నూతన చట్టం రూపొందించబడాలని అలాంటి చట్టం రూపొందించడం వల్ల క్రైస్తవ సమాజానికి తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ లేని మేలు చేసిన వాళ్ళు అవుతారని సూచించారు. కలిసి కట్టుగా పోరాడుతూ క్రైస్తవ ఆస్తుల కాపాడుకుంటామని 150 సంవత్సరాలుగా జరుగుతున్న మిషనరీ పరిచర్యకు చట్టపరంగా న్యాయపరంగా శాశ్వతమైన పరిష్కారం లభించే వరకు ఎంతటికైనా తెగించి పోరాడుతామే తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. క్రైస్తవ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలు సెంటినరీ బాప్టిస్ట్ సంఘం నిర్వహిస్తున్న మిషనరీ పరిచర్యలో పాలి భాగస్తులై ఆస్తుల రక్షణతో పాటు పరిచర్య రక్షణకు సేవా కార్యక్రమాల రక్షణకు అనాధ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని ప్రత్యేకించి కోరారు. ఈ ప్రొటెస్ట్ కార్యక్రమంలో సంఘ కాపరులతో పాటు సంఘ ప్రెసిడెంట్ టి.విజయ స్వరూప్,సెక్రటరీ డాక్టర్ టి క్రీస్టఫర్ రూబెన్,జాయింట్ సెక్రటరీ విద్యాకర్,వైస్ ప్రెసిడెంట్ ఎన్ జాన్సన్ ప్రసాద్,ట్రెజరర్ డాక్టర్ విలియం విజయ కుమార్,రెండవ జాయింట్ సెక్రటరీ ఎన్ సునీల్ సోమ సుందరన్ ,రెండవ వైస్ ప్రెసిడెంట్ జె డానియల్ బెల్దజార్,కాంగ్రెస్ నాయకులు మోజెస్ ఆనంద్ బోడ డిన్న కార్పొరేటర్ శ్రీమన్ పాస్టర్ జోసఫ్ ప్రభాకర్,సుమారుగా 300 మంది క్రైస్తవ విశ్వాసులు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ స్పందిస్తూ స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు సెంటినరీ బాప్టిస్ట్ సంఘ మిషనరీ ఆస్తులను కాపాడుటకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. మిషనరీ ఆస్తులను పరిచర్యలను కాపాడుకోవడం కోసం జై భీమ్ సంస్థ యజమానిగా తన వంతు కర్తవ్యాన్ని తన వంతు సహకారాన్ని తన వంతు తోడ్పాటును 100 శాతం సంఘ కాపరులకు, సంఘ పెద్దలకు త్రినగర క్రైస్తవ వాసులకు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. భూ కబ్జాదారులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తూ న్యాయస్థానాల తీర్పులకు విరుద్ధంగా కబ్జాలకు ప్రయత్నం చేస్తూ క్రైస్తవుల ఓపికను క్రైస్తవుల విశ్వాసాన్ని పరీక్షించకూడదని హెచ్చరించారు. ప్రతికూలమైన సమయాలను ఎదుర్కోవడంలో క్రైస్తవులకు ఉన్నంత సహనం మరెవరికి ఉండదని తెలుపుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అంటేనే ఉద్యమాలకు నిలయమని క్రైస్తవ భూముల జోలికి వస్తున్న అసాంఘిక శక్తులు పసిగట్టాలని తెలుపుతూ చట్టాలకు న్యాయస్థానాలకు విరుద్ధంగా సంఘంపై సంఘ పెద్దలపై మిషనరీ ఆస్తులపై క్రైస్తవ భూములపై కబ్జాలకు,దాడులకు పాల్పడతామంటే ప్రతిదాడులు తప్పకుండా ఎదుర్కోవాల్సి వస్తుందని సంగతిని భూ కబ్జాదారులు ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోకూడదన్నారు. భూ కబ్జాల వెనుక ఎంతటి అసాంఘిక శక్తులు ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెబుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ఆస్తుల పట్ల క్రైస్తవులపై జరుగుతున్న దాడుల పట్ల అసెంబ్లీలో ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించాలని తెలిపారు.









# ప్రొటెస్టులో పాల్గొన్న దేవరకొండ శ్రావణ్ కుమార్

**క్రైస్తవ ఆస్తుల రక్షణ కోసం యువత ముందుకు రావాలి**
**సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ జి.జే నిరంజన్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు**
**ప్రతి దినం మిషనరీ సేవల రక్షణ కోసం తీవ్రంగా పాటుపడుతాం**
**చరిత్ర కలిగిన క్రైస్తవ సంఘాన్ని కాపాడుకొని తీరాల్సిందే**

హన్మకొండ జై భీమ్ న్యూస్:-



హన్మకొండలోని సెంటినరీ బాప్టిస్ట్ సంఘం ఆస్తులను పరిచర్యను మిషనరీ సేవలను కాపాడుకోవడం కోసం యువత అధిక సంఖ్యలో ముందుకు రావాలని దేవరకొండ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చాడు. ఆదివారం సంఘారాధన అనంతరం నిర్వహించబడిన ప్రొటెస్ట్ కార్యక్రమంలో పాల్గొని సంఘ సీనియర్ కాపరి రెవరెండ్ డాక్టర్ జీజే నిరంజన్ గారి ఆశీర్వాదం తీసుకొని కార్యక్రమంలో పాల్గొనడం గొప్పతనంగా భావిస్తున్న అని తెలిపాడు. ట్రైసిటీ క్రిస్టియన్ సభ్యులంతా సెంటినరీ బాప్టిస్ట్ సంఘ మిషనరీ సేవలను కాపాడుకోవాలని తద్వారా వేల సంఖ్యలో పేదలకు వైద్య సేవలు చిన్నారులకు విద్యా సేవలు పేద విద్యార్థినీలకు నర్సింగ్ విద్యా సేవలు అందించబడుటలో సహకరించగలమని పేర్కొన్నారు. క్రైస్తవ ఆస్తులను కాపాడుకోవడంలో యువత అంతా ఏకమై బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని తెలుపుతూ కేవలం క్రైస్తవుల పై మాత్రమే పదేపదే దాడులు జరగడం తీవ్రంగా పరిగణించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మతాలతో సంబంధం లేకుండా జాతులతో సంబంధం లేకుండా వర్గాలతో సంబంధం లేకుండా కులాలతో సంబంధం లేకుండా అట్టడుగు స్థాయి ప్రజలకు సేవలను అందించిన గొప్ప ఘనత కేవలం మిషనరీ పరిచర్యలకు మాత్రమే దక్కుతుందని అలాంటి పరిచర్య సేవలను 150 సంవత్సరాల కాలం పాటు కొనసాగిస్తూ కొనసాగించేలా ముందుకు సాగుతున్న సెంటినరీ బాప్టిస్ట్ సంఘ కాపరులకు సంఘ పెద్దలకు సంఘవిశ్వాసులకు త్రినగర క్రైస్తవ సమాజం అండగా నిలవాలని కోరాడు.

# చిన్నారుల గుండె ఆపరేషన్లు (హార్ట్ సర్జరీస్)

**వృద్ధాశ్రమం & అనాథాశ్రమం ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ నడుపుతున్న "రాఘవ లారెన్స్ ఛారిటబుల్ ట్రస్ట్" గత అనేక సంవత్సరాలుగా పేద ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు విశేష సేవలు అందిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు**

(చెన్నై జై భీమ్ న్యూస్)



1.-చిన్నారుల గుండె ఆపరేషన్లు (హార్ట్ సర్జరీస్):

పుట్టుకతోనే గుండె సంబంధిత సమస్యలున్న వందలాది మంది పిల్లలకు లారెన్స్ తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నారు.

2.- వికలాంగుల సహాయార్థం :

శారీరక వికలాంగులకు వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలు అందించడమే కాకుండా, వారు సొంతంగా బతికేలా ఉపాధి అవకాశాలు (ఉదా: చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి సహాయం) కల్పిస్తారు.

3.- విద్య (ఎడ్యుకేషన్): చదువుకోవాలనే ఆసక్తి ఉండి ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు ఫీజుల రూపంలో ఆర్థిక సహాయం చేస్తారు

4.- వృద్ధాశ్రమం & అనాథాశ్రమం: నిరాశ్రయులైన వృద్ధులకు, అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి బాగోగులు చూసుకుంటారు

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకుకోసం

ఈ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం చెన్నైలో ఉన్నప్పటికీ, తెలుగు లిరాష్ట్రాల (ఏపీ ఀ టీస్) నుండి కూడా అనేకమంది బాధితులు సహాయం పొందుతున్నారు.

భాషా సమస్య లేదులి :

లారెన్స్ టీంలో తెలుగు తెలిసిన వారు కూడా ఉంటారు, కాబట్టి తెలుగు వారు సులభంగా సంప్రదించవచ్చు.

ప్రక్రియ : మీరు నేరుగా చెన్నైలోని వారి కార్యాలయానికి వెళ్లి రిపోర్టులు చూపించవచ్చు లేదా ఫోన్ ద్వారా ప్రాథమిక సమాచారం తెలుసుకోవచ్చు. గుండె ఆపరేషన్ల వంటి అత్యవసర కేసులకు వీరు ప్రాధాన్యత ఇస్తారు

సంప్రదించాల్సిన వివరాలు (కాంటాక్ట్ డీటెయిల్స్)

రాఘవ లారెన్స్ చారిటబుల్ ట్రస్ట్,

చీశీ. 32, ఫ్ - బ్లాక్,

1ర్ మెయిన్ రోడ్, అన్న నగర్ ఈస్ట్,

చెన్నై - 600102, తమిళ్ నాడు, ఇండియా.

ఫోన్ నెంబర్లు:

మొబైల్: ం91 97907 11115

మొబైల్: ం91 97911 60888

(గమనిక: ఈ నెంబర్లకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య కాల్ చేయడానికి ప్రయత్నించండి. కొన్నిసార్లు లైన్ బిజీగా ఉండవచ్చు).

అవసరమైన పత్రాలు:

మీరు వైద్య సహాయం కోసం సంప్రదిస్తుంటే.. రోగికి సంబంధించిన డాక్టర్ రిపోర్టులు, ఆధార్ కార్డ్, మరియు ఆదాయ ధృవీకరణ పత్రం (ఇన్కమ్ సర్టిఫికెట్) లేదా రేషన్ కార్డ్ వెంట తీసుకెళ్లడం లేదా వాట్సాప్ ద్వారా పంపడం అవసరం అవుతుంది.

సేకరణ:నవీన్ నడిమింటి

ముఖ్య సూచన:

లారెన్స్ తరచుగా తన సోషల్ మీడియా (ఫేస్బుక్/స్థ్) ద్వారా కూడా కొత్త అప్డేట్స్ ఇస్తుంటారు. ఒకవేళ మీరు వెళ్లే ముందు వారి ఫేస్‌బుక్ పేజీని ఒకసారి చెక్ చేస్తే వారు ప్రస్తుతం ఏ రకమైన అప్లికేషన్లు తీసుకుంటున్నారో క్లారిటీ వస్తుంది.

## ఈస్ట్ పాయింట్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మహేంద్ర మాదేష్‌కు అంతర్జాతీయ ఫెలోషిప్ గౌరవం



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర బెంగళూరు నగరంలోని ప్రతిష్టాత్మక ఈస్ట్ పాయింట్ హాస్పిటల్‌లో సేవలందిస్తున్న ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ మహేంద్ర మాదేష్, ఎంసిహెచ్, ప్రముఖ అమెరికన్ వైద్య సంస్థ అయిన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ న్యూరోలాజికల్ సర్జన్స్ (ఎఎఎన్ఎస్) ద్వారా ఇంటర్నేషనల్ ఫెలో ( ఐఎఫ్ఎఎఎన్ఎస్) మెంబర్‌షిప్ - 2025 అంతర్జాతీయ గౌరవాన్ని ప్రదానం చేశారు. న్యూరో సర్జరీ రంగంలో ఆయన చేసిన గణనీయమైన సేవ, ఉన్నత విద్యావిషయక సాధన మరియు వైద్య రంగానికి చేసిన గణనీయమైన కృషిని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రతిష్టాత్మక సభ్యత్వం ఇవ్వబడింది. ప్రపంచంలోని అత్యుత్తమ అనుభవజ్ఞులైన వైద్యులకు మాత్రమే ఇచ్చే ఈ గౌరవం భారతీయ వైద్య రంగానికి అందులోనూ బెంగళూరు ఈస్ట్ పాయింట్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మహేంద్ర మాదేష్‌కు చెందడం గర్వకారణం. డాక్టర్ మహేంద్ర మాదేష్ ఈస్ట్ పాయింట్ హాస్పిటల్‌లో సీనియర్ న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్నారు మరియు సంక్లిష్ట శస్త్రచికిత్సలలో అపార అనుభవం కలిగి ఉన్నారు. వేలాది మంది రోగులకు నాణ్యమైన చికిత్స అందించడం ద్వారా ఆయన ప్రజల ప్రశంసలు పొందారు. ఈస్ట్ పాయింట్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మరియు సిబ్బంది ఈ ముఖ్యమైన విజయం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు భవిష్యత్తులో ఆయన మరిన్ని ముఖ్యమైన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## రాగ్గింగ్, మాదక ద్రవ్యాల నిరోధకతపై కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**వరంగల్, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా విద్యార్థుల కోసం సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో రాగ్గింగ్, మాదక ద్రవ్యాల నిరోధకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ నార్కోటిక్స్ బ్యూరో వరంగల్ విభాగం ఇన్స్పెక్టర్ బి. రవీందర్ పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల రకాలూ, వాటి దుష్ప్రభావాలు మరియు చట్టపరమైన శిక్షల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. సుదర్శన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైన వ్యక్తులు తమ జీవితానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా నష్టం కలిగిస్తారని తెలిపారు. మాదక ద్రవ్యాల కేసుల్లో అరెస్ట్ అయిన వ్యక్తి తన నిర్దోషిత్వాన్ని తానే నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని, ఇతర నేరాల్లో మాత్రం ప్రాసిక్యూషన్ నేరాన్ని నిరూపించే వరకు చట్టం ముందు వ్యక్తి అమాయకుడిగానే పరిగణించబడతాడని చెప్పారు. రాగ్గింగ్‌పై కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని, సరదాగా అయినా జూనియర్లను వేధించడం రాగ్గింగ్ కిందికే వస్తుందని హెచ్చరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన యూజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మల్లికార్జున రెడ్డి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజానికి మార్గదర్శకులుగా ఎదగాలని సూచించారు. అనంతరం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ నిర్వహించిన వ్యాసరచన పోటీలు, యూనివర్సిటీ వక్తృత్వ పోటీల విజేతలను, అలాగే మేడారం సేవల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సన్మానించారు. కార్యక్రమం ముగింపులో ఇన్స్పెక్టర్ రవీందర్ అందరితో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వందన సమర్పణతో ముగిసింది. అనంతరం విద్యార్థులు “లెక్సస్ ఫీస్టా” పేరుతో ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించగా, మొదటి సంవత్సరం విద్యార్థిని ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మేడారం జాతర హుండీ లెక్కింపు కొనసాగుతోంది

### నాలుగో రోజు రూ.2.64 కోట్లు



**ములుగు జిల్లా, మేడారం, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం అధికారులు పర్యవేక్షణలో కొనసాగుతోంది. టీటీడీ కళ్యాణ మండపం, హనుమకొండలో భద్రతా ఏర్పాట్ల మధ్య హుండీల లెక్కింపు ప్రక్రియను ఎండోమెంట్స్ శాఖ సిబ్బంది మరియు సేవా సమితి ప్రతినిధులు నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు 200 హుండీలు లెక్కించగా రూ. 2,64,75,757 ఆదాయం లభించింది. ఇప్పటివరకు నాలుగు రోజులలో మొత్తం 625 హుండీలు లెక్కించగా రూ. 10,71,22,116 ఆదాయం నమోదైంది. నాణేల లెక్కింపు ఇంకా ప్రారంభం కాలేదని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ కొనసాగుతుండగా హుండీలలో భారీగా ఆదాయం వస్తోందని అధికారులు వెల్లడించారు.

# ఎప్‌స్టీన్ మరక - అంతర్జాతీయ ఫైల్స్‌పై కేంద్రం వివరణ ఇవ్వాలి: డాక్టర్ బరిగెల శివ



**డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్ అండ్ చైర్మన్ (స్పెషల్ స్టోరీ/అభిప్రాయం)**

ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన అంతర్జాతీయ ఫైల్స్‌లో భారత ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం దేశ ప్రతిష్టకు మచ్చగా మారిందని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. లైంగిక నేరాల కేసుల్లో శిక్ష అనుభవించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నాయకులు, కార్పొరేట్లతో సంబంధాలు కలిగి ఉన్నాడని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీతో ఎప్‌స్టీన్‌కు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న సంబంధాలు, వాటికి సంబంధించిన ఇమెయిల్ చర్చల్లో ప్రధాని పేరు ప్రస్తావనకు వచ్చిందనే ఆరోపణలపై కేంద్రం స్పందించాల్సిన బాధ్యత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్--ఇజ్రాయిల్ సంబంధాలు, రాఫెల్ ఒప్పందం వంటి అంశాలు కూడా ఈ ఫైల్స్‌లో ఉన్నట్లు వస్తున్న వార్తలు ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఖండించినప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న కథనాలపై పార్లమెంటులో చర్చ జరిపి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. 2014--2017 మధ్యకాలంలో హర్‌దీప్‌సింగ్ పురి ఎప్‌స్టీన్‌తో ఇమెయిల్, చాట్‌లు జరిపినట్లు వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావిస్తూ, ఈ పరిణామాలపై పారదర్శకత అవసరమని అన్నారు. అలాగే అనిల్ అంబానీ, రాఫెల్ ఒప్పందం, అమెరికా రాజకీయ నాయకులతో ఎప్‌స్టీన్ సంబంధాలపై వచ్చిన అంతర్జాతీయ కథనాల నేపథ్యంలో సమగ్ర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. ట్రంప్, బిల్ క్లింటన్ వంటి ప్రపంచ నాయకుల పేర్లు కూడా ఈ ఫైల్స్‌లో వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో భారతదేశానికి సంబంధించిన అంశాలపై కూడా స్పష్టత రావాలని ఆయన అన్నారు. ఈ విషయాలు నిజం కాదని కేంద్రం చెబితే, వాటిని అధికారికంగా నిరూపించేందుకు పార్లమెంటులో చర్చ జరపాలని డాక్టర్ బరిగెల శివ కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి





### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్ జిల్లా / వర్ధన్నపేట, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఆదివారం వర్ధన్నపేట రైతు వేదికలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్భంధరహితంగా, సజావుగా జరగాలంటే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓట్ల లెక్కింపు విధానం, లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్‌లు, బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు విధానం, కౌం టింగ్ టేబుళ్లు, రౌండ్ల వారీగా ఫలితాల ప్రకటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టత ఉండాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఓట్ల లెక్కింపును సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. ఏదైనా సందేహం తలెత్తిన వెంటనే పై అధికారులను సంప్రదించాలని, సిబ్బంది అందరూ ఐడీ కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తేదీ ఉదయం 6 గంటలలోపు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు సమర్పించిన వారికే ఆర్వోలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభించాలని చెప్పారు. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్, ఎన్నికల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి గురుకులంలో.. ఫుడ్ పాయిజన్ ఘటన





### ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సీరియస్, విద్యార్థినులకు పరామర్శ

**మంచిర్యాల జిల్లా, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

బెల్లంపల్లిలోని గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో భోజనం చేసిన అనంతరం సుమారు 20 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా, వారిని వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆదివారం హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ ఎలా జరిగింది? ఏ ఆహారం కారణంగా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు? అనే అంశాలపై ఎమ్మెల్సీ ఆరా తీశారు. ఈ ఘటనపై జిల్లా సబ్ కలెక్టర్ మనోజ్‌తో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో తరచూ ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణలో లోపం ఉందా? వంట సామగ్రి నాణ్యతలో సమస్యలున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేసి హెల్త్ డైరెక్టర్‌కు పంపాలని కూడా సూచించారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మకు నివాళులు

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

**ఎల్కతుర్తి, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

సమాజంలో అసమానతలు, దోపిడీ, వివక్ష నిర్మూలన కోసం సాగిన విప్లవోద్యమంలో భాష బోయిన కనకమ్మ మరణం తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో జరిగిన అంతిమ నివాళి కార్యక్రమంలో ఆమె పాల్గొని కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, సాయుధ పోరాటాల్లో పాల్గొన్న తన కుమారుడు బీరప్పకు ధైర్యం నింపుతూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన ధీరురాలు కనకమ్మ అని కొనియాడారు. తండ్రి బౌతు మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పెరిగిన ఆమె, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషిస్తూ పీడితుల పక్షాన నిలిచి ప్రజా పోరాటాలకు మద్దతు ఇచ్చిందన్నారు. లాఠీచార్జీలు, పోలీస్ నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె నేటి తరం మహిళలకు, కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత వంటి అడ్డంకులు సామాజిక ఉద్యమాలకు అడ్డుకావని నిరూపించిన వ్యక్తిగా కనకమ్మ నిలిచిందని, ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. కుటుంబ విప్లవ వారసత్వాన్ని కొనసాగిస్తూ భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. కనకమ్మ మరణంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమయాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, భాష బోయిన సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి, జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్ సంచలన ఆరోపణలు



**హైద్రాబాద్, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటన వెనుక కుట్ర ఉందని, ముఖ్యంగా ఓటుకు నోటు కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను నాశనం చేయడానికే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. ఓటుకు నోటు కేసు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో సాక్ష్యాధారాలను శాశ్వతంగా తొలగించేందుకు ఈ ఘటనను ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ వంటి అత్యంత భద్రతా ఏర్పాట్లు ఉన్న ప్రదేశంలో అగ్ని ప్రమాదం జరగడం, ప్రమాదం జరిగిన తీరుపై స్పష్టత లేకపోవడం, మొదట నష్టం తక్కువగా ఉందని చెప్పి తర్వాత అనేక కేసులకు సంబంధించిన సాక్ష్యాలు దగ్ధమయ్యాయని వెల్లడించడం వంటి అంశాలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో అనేక కేసులకు సంబంధించిన పత్రాలు, కంప్యూటర్లు, సర్వర్లు దగ్ధమయ్యాయని వస్తున్న సమాచారం ఆందోళనకరమని కేటీఆర్ పేర్కొన్నారు. వేలాది కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలు నష్టపోయినట్లయితే నేరస్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరగాలని, అవసరమైతే రిటైర్డ్ న్యాయమూర్తితో దర్యాప్తు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశంలో జోక్యం చేసుకుని నిజానిజాలు వెలికితీయాలని ఆయన కోరారు. అన్ని పార్టీల ప్రతినిధులకు ప్రమాద స్థలాన్ని పరిశీలించే అవకాశం కల్పించాలని కూడా ఆయన అన్నారు. మరోవైపు, ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు వెలువడాల్సి ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

# పరీక్షా పే చర్చా-2026 ప్రత్యక్ష ప్రసారానికి హనుమకొండ జిల్లాలో విస్తృత ఏర్పాట్లు

**హన్మకొండ, ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చా (పరీక్ష పే చర్చ -- పీపీసీ) 2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు హనుమకొండ జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్-ఆఫీసియో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ (సమగ్ర శిక్ష) తెలిపారు. విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై సానుకూల దృక్పథం కల్పించడమే లక్ష్యంగా భారత ప్రధానమంత్రి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చా కార్యక్రమం ఈ ఏడాది కూడా కొనసాగుతోంది. ఈ క్రమంలో పరీక్షా పే చర్చా--2026 రెండవ ఎపిసోడ్‌ను ఫిబ్రవరి 9, సోమవారం ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీ నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఇప్పటికే ఫిబ్రవరి 6న నిర్వహించిన మొదటి ఎపిసోడ్ దూరదర్శన్, పీఎం ఈ - విద్యా ఛానళ్లు, రేడియో, వివిధ ఓటిటి ప్లాట్‌ఫార్ములు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేయబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఎదుర్కొనే ఒత్తిడి, సమయ నిర్వహణ, చదువు పద్ధతులు, లక్ష్య సాధన వంటి అంశాలపై ప్రధానమంత్రి ఇచ్చిన సూచనలు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, గురుకుల పాఠశాలలు, అలాగే విద్యాశాఖ కార్యాలయాలు, ఉప కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న ఇతర ప్రదేశాల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని పెద్ద ఎత్తున వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. పాఠశాలల్లో టెలివిజన్లు, ప్రొజెక్టర్లు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం వీక్షించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతరుల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సేకరించి ఫిబ్రవరి 9 మధ్యాహ్నం 2 గంటలలోపు రాష్ట్ర స్థాయి సూచించిన ఈమెయిల్‌కు పంపించాలని స్పష్టం చేశారు. పరీక్షా పే చర్చా కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయం, ఆందోళనలను తగ్గించడం, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, లక్ష్య సాధనకు ప్రేరణ కల్పించడం ముఖ్య ఉద్దేశమని జిల్లా విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ విద్యా ప్రయాణంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ అందరివారు

**హన్మకొండలో జ్ఞాన మాలాంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ**



**హన్మకొండ, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక వర్గానికే పరిమితి చెందిన నాయకుడు కాదని, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రతినెల రెండవ ఆదివారం అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జ్ఞాన మాలాంకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం హన్మకొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా జ్ఞాన మాలాంకరణ కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సూపరిండెంట్ డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య, న్యాయవాది దండు మోహన్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా ఈ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, స్వాభిమానమే ఆయన జీవిత సందేశమని వివరించారు. ఇప్పటికీ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవిస్తూ, అంబేద్కర్‌ను ఒక వర్గానికే పరిమితం చేయడం కొందరి అవివేకానికి నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు గౌరవించి, సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పనికల శ్రీనివాస్, కంకణాల సంతోష్, కదారి కుమార్, దండ్రే శ్రీనివాస్, పోతుల కొమ్మలు, శేషాద్రి నాగులు, మల్లాం రాజ్ కుమార్, పాడుగుల నర్సయ్య, పాత సంపత్, పాడుగుల రవీందర్, సదువల సారంగపాణి, మొగ్గం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది.

# ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై మరోసారి కేటీఆర్ ఆరోపణలు



**హైద్రాబాద్, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఘటన వెనుక ఓటుకు నోటు కేసుకు సంబంధం ఉన్న మరొక పెద్దమనిషి హస్తం కూడా ఉండొచ్చని ఆయన అన్నారు. ఢిల్లీలో ఉన్న ప్రభుత్వం ఓటుకు నోటు కేసుతో సంబంధం ఉన్న కొంతమంది మద్దతుతో నడుస్తోందని, వారి ఆదేశాల మేరకు ఈ ఘటన జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరి ప్రమేయం ఉందో నిష్పాక్షిక విచారణ ద్వారా వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిగి నిజానిజాలు బయటపడాలని ఆయన కోరారు.

# మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిధిలో బయటి వ్యక్తులు ఉండరాదు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్, 8 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో బయటి వ్యక్తులు ఉండరాదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న జనగామ, ఘన్పూర్, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట పట్టణాల్లో ఎన్నికల ప్రచారం నిమిత్తం బయటి ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది మరియు ఇతరులు అందరూ తప్పనిసరిగా సాయంత్రం 5 గంటల లోపు తమ తమ గమ్యస్థానాలకు తిరిగి వెళ్లిపోవాలని ఆయన సూచించారు. నిర్దేశిత సమయం అనంతరం కమిషనరేట్ పరిధిలో అనవసరంగా సంచరిస్తున్నట్లు గుర్తించి నట్లయితే, సంబంధిత వ్యక్తులపై ఎన్నికల నిబంధనలు మరియు చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, కార్యకర్తలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.




# మున్సిపల్ ఎన్నికలు: ప్రచారంపై నిషేధం

**పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో డ్రై డే**

**ములుగు, ఫిబ్రవరి 8 (జై భీమ్ న్యూస్)**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం ములుగు పట్టణంలో ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరూ బహిరంగ ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసిసి బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం దుకాణాలు, కల్లు షాపులు మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఓట్ల లెక్కింపు జరగనున్న ఈ నెల 13న కూడా డ్రై డే అమల్లో ఉంటుందని, కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు మద్యం, కల్లు విక్రయాలను నిషేధించినట్లు తెలిపారు.